# స్కూల్ అసిస్టెంట్ -సోషల్ మాదిరి ప్రశ్నపత్రం

(1 నుంచి 40 వరకు అన్ని విభాగాల వారికీ కామన్ ప్రశ్నలు ఉంటాయి)

41. ఆల్టామ్ (Aalthaam) పర్వతాలు ఏ దేశంలో ఉన్నాయి?

1) జపాన్ 2) రష్యా 3) కజకిస్తాన్ 4) ఉత్తర కొరియా

42. ఆఫ్రికా ఖండ శీతోష్ణస్థితిలో వైవిధ్యతలకు కారణం?

1) ఈ ఖండం ద్వారా భూమధ్యరేఖ, కర్కటరేఖ, మకర రేఖలు పోతున్నాయి కాబట్టి
2) ఈ ఖండం విశాలంగా ఉండడం, చుట్టూ పర్వతాలు ఉండడం వల్ల
3) భూమధ్యరేఖా ఖండం మధ్య గుండా వెళ్తూ ఉండడం, అతిపెద్ద సహారా ఎడారి ఉండడం
4) విశాలమైన అడవులు, అతిపెద్ద తీరరేఖతో ఉండడం

43. వీటిలో అసత్యం?

i) యూరప్ క్రీడామైదానం – ఇంగ్లండ్
ii) యూరప్ యుద్ధరంగం – ఫ్రాన్స్
iii) అర్ధరాత్రి సూర్యుడి దేశం –జపాన్
iv) సప్త పర్వతాల నగరం – రోమ్

1) iii, iv 2) i, iii 3) i, ii, iv 4) i, ii, iii

44. నాణ్యమైన మాంగనీస్ నిక్షేపాలు ఉన్నదేశం?

1) భారత్ 2) చైనా 3) జపాన్ 4) అమెరికా

45. భూ ఉపరితలంపై 30°c ఉష్ణోగ్రత ఉన్నప్పుడు ఆ ప్రదేశం నుంచి 500 మీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత ఎంత ఉష్ణోగ్రత ఉంటుంది?

1) 27°c 2) 28.5°c 3) 31.5°c 4) 33°c

46. ఉత్తర కొన నుంచి దక్షిణ కొనకు మధ్య 75 అక్షాంశ రేఖలు కలిగిన ఖండం?

1) ఆసియా 2) ఆఫ్రికా 3) ఉత్తర అమెరికా 4) దక్షిణ అమెరికా

47. ప్రపంచంలోనే అతిపెద్దదైన అమెజాన్ నది ఎందులో కలుస్తుంది?

1) పసిఫిక్ మహాసముద్రం 2) అట్లాంటిక్ మహాసముద్రం
3) మధ్యధరా సముద్రం 4) హిందూ మహాసముద్రం

48. అపహేళి అంటే?

1) భూమికి చంద్రుడికి మధ్య అత్యధిక దూరం ఉండే స్థితి
2) సూర్యుడు, చంద్రుడికి మధ్య అత్యధిక దూరం ఉండే స్థితి
3) సూర్య చంద్రులు, భూమికి మధ్య అత్యధిక దూరం ఉండే స్థితి
4) భూమి, సూర్యుడి మధ్య అత్యధిక దూరం ఉండే స్థితి

https://recruitmentindia.in/previous-papers/

49. రాయలసీమ ప్రాంత వైశాల్యం?

1) 56,780 చ.కి.మీ. 2) 67,300 చ.కి.మీ. 3) 69,800 చ. కి.మీ. 4) 62,650 చ.కి.మీ.

50. ఆంధ్రప్రదేశ్‌లో అతి ఎక్కువ వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో లేనివి?

1) బుడమేరు, సగిలేరు పరీవాహక ప్రాంతాలు 2)తమ్మిలేరు, మున్నేరు పరీవాహక ప్రాంతాలు

3) సగిలేరు, మున్నేరు పరీవాహక ప్రాంతాలు 4)బుడమేరు, తమ్మిలేరు పరీవాహక ప్రాంతాలు

51. భూమి ఉష్ణసమతౌల్యం అంటే?

1) సూర్యపుటం ద్వారా భూమి ఉపరి తలం ఎంతగా వేడెక్కుతుందో భూవి కిరణం ద్వారా అంతగానే చల్లారడం

2) సూర్య వికిరణం ద్వారా భూమి ఉపరితలం ఎంతగా వేడెక్కుతుందో భూవికిరణం ద్వారా అంతే వేడెక్కడం

3) భూవికిరణం ద్వారా భూమి ఉపరితలం ఎంతగా చల్లారుతుందో సూర్య వికిరణం ద్వారా అంతే వేడెక్కడం

4) భూవికిరణం ద్వారా భూమి ఉపరి తలం ఎంతగా చల్లారుతుందో, సూర్య పుటంద్వారా అంతగానే చల్లారడం

52. ఛినూక్, ఫోన్, మిస్ట్రాల్ అనేవి?

1) కాలాన్నిబట్టి వీచే పవనాలు (రుతుపవనాలు) 2) వ్యాపార పవనాలు

3) ప్రపంచ పవనాలు 4)స్థానిక పవనాలు

53. సహారా ఎడారికి సంబంధించి వీటిలో వాస్తవం?

i) అమెరికా సంయుక్త రాష్ట్రాలకు రెట్టింపు పరిమాణం ఉంటుంది

ii) దక్షిణార్ధగోళంలోనే అతిపెద్ద ఉష్ణ మండల ఎడారి

iii) ఆఫ్రికా ఖండంలో నాల్గో వంతు భూభాగం ఆక్రమించింది

iv) పరిమాణంలో థార్ ఎడారి దీనిలో సగం ఉంటుంది

1) iii 2) i 3) ii, iii 4) i, iv

54. ఆస్ట్రేలియా రాజధాని?

1) సిడ్నీ 2) మెల్‌బోర్న్ 3) పెర్త్ 4) కాన్‌బెర్రా

55. పాపీ, లిల్లీ, బటర్‌కప్ లాంటి పూల మొక్కలు ఎక్కడ బాగా పెరుగుతాయి?

1) టైగా మండలం 2) రుతుపవన మండలం

3) టండ్రా మండలం 4) మధ్యధరా ప్రకృతిసిద్ధ మండలం

https://recruitmentindia.in/previous-papers/

56. భూ కంపాల వల్ల ఎక్కువగా నష్టం జరగడానికి కారణం?

1) భూకంపాల వల్ల సంభవించే దుష్ఫలితాలు 2) భూకంప తీవ్రత
3) భూకంప నాభిలోతు పెరగడం 4) భూకంప తరంగాల తీవ్రత

57. 7వ నెంబర్ జాతీయ రహదారిపై ఉండని పట్టణాలు?

1) ఆదిలాబాద్, నిజామాబాద్, పెను గొండ, ద్రోణాచలం, ఆర్మూర్
2) కర్నూల్, అనంతపురం, నిర్మల్, కామారెడ్డి, గుత్తి
3) మేడ్చల్, ప్యాపిలి, బాల్కొండ, రామా యంపేట, పామిడి 4) పైవేవీకావు

58. 1952 జాతీయ అటవీ విధానం ప్రకారం మైదాన ప్రాంతంలో ఎంత శాతం అడవులు ఉండాలి?

1) 50 2) 33 3) 20 4) 27

59. భారతదేశం మొత్తం భూభాగంలో వివిధ రకాల మృత్తికలు, అవి విస్తరించి ఉన్న ప్రాంత విస్తీర్ణం కింద ఉన్నాయి. వీటిలో తప్పుగా తెలిపింది?

1) నల్లరేగడి మృత్తికలు – 24.12 శాతం 2) ఒండ్రు మృత్తికలు – 23.4 శాతం
3) పర్వత మృత్తికలు – 8.46 శాతం 4) ఎర్ర మృత్తికలు – 29.08 శాతం

60. పట్టణీకరణ ఎక్కువగా ఉన్న రాష్ట్రం?

1) మహారాష్ట్ర 2) గోవా 3) గుజరాత్ 4) తమిళనాడు

61. అతి ఎక్కువగా విద్యుదుత్పత్తి చేసే బహుళార్థ సాధక పథకం?

1) భాక్రానంగల్ 2) నాగార్జునసాగర్ 3) హీరాకుడ్ 4) దామోదర్‌లోయ

62. కరువును నివారించడానికి చేపట్టే చర్యల్లో లేనిది?

1) వర్షం నీటిని సేకరించి నిల్వచేయడం
2) చిన్న నీటిపారుదల సౌకర్యాలు పెంచి వాటితో వ్యవసాయం సాగుచేయడం
3) మురికి నీటిని శుద్ధిచేసి, తిరిగి వినియోగించడం
4) ఉప్పునీటిని మంచినీటిగా మార్చుకొని వినియోగించుకోవడం

63. ప్రపంచంలో జనాభా వేగంగా పెరుగుతున్న దేశం?

1) చైనా 2) భారత్ 3) బంగ్లాదేశ్ 4) ఫిలిప్పైన్స్

64. స్త్రీ అక్షరాస్యత ఏ జిల్లాలో ఎక్కువగా ఉంది?

1) కృష్ణా 2) రంగారెడ్డి 3) పశ్చిమ గోదావరి 4) తూర్పుగోదావరి

65. సామాజిక మానవ సంబంధాలు ఏ యుగం నుంచి ప్రారంభమయ్యాయి?

1) పాతరాతి 2) మధ్యరాతి 3) నవీన శిలా 4) లోహ

https://recruitmentindia.in/previous-papers/

66. ఏయే దేశాల ప్రాచీన లిపులతో హరప్పా నాగరికత కాలం నాటి లిపికి పోలికలున్నట్లు తెలుస్తుంది?

1) ఈజిప్టు, మెసపటోమియా 2) అరేబియా, గ్రీక్
3) ఈజిప్టు, అరేబియా 4) మెసపటోమియా, గ్రీక్

67. సంగ్రాహిత రత్నిన్ విధులు?

1) అంతఃపుర భద్రతాధికారి 2) రాజ్య కోశాధికారి
3) ముఖ్య సైనికాధికారి 4) పన్ను వసూలు అధికారి

68. గౌతమబుద్ధుడు ప్రవచించిన అష్టాంగ మార్గాల్లో లేని నీతి సూత్రం?

1) సరైన శ్రమ 2) సరైన ఆలోచన
3) సరైన నిశ్చయం 4) సరైన శిక్షణ

69. శక, యవన రాజ వంశాలను నాశనం చేసిన శాతవాహన రాజు?

1) మొదటి శాతకర్ణి 2) యజ్ఞశ్రీ శాతకర్ణి 3) గౌతమీపుత్ర శాతకర్ణి 4) రెండో పులోమావి

70. వివిధ రాజవంశాలు- వారి ఆస్థానంలోని కవుల జతలో సరికానివి?

i) పల్లవులు – భారవి
ii) తూర్పు చాళుక్యులు – నన్నయ
iii) పుష్యభూతి – బాణుడు
iv) గుప్తులు – నారాయణ భట్టు
v) హర్యాంక – విష్ణుశర్మ

1) iv,v 2) ii,iii 3) i,iii,iv 4) i,ii,v

71. ఓరుగల్లులో కాకతీయుల పాలన అంత మైన సంవత్సరం?

1) క్రీ.శ. 1296 2) క్రీ.శ. 1323 3) క్రీ.శ. 1329 4) క్రీ.శ. 1332

72.ఘాజీ మాలిక్‌గా ఎవరిని పిలిచేవారు?

1) బాల్బన్ 2) అల్లాఉద్దీన్ ఖిల్జీ 3) గియాసుద్దీన్ తుగ్లక్ 4) మహ్మద్ బిన్ తుగ్లక్

73. హిందూ, ఇస్లాం మతాల ధ్యేయం ఒకటేనని చాటి చెప్పినవారు?

1) అమీర్ ఖుస్రూ 2) తులసీదాస్ 3) రస్‌ఖాన్ 4) ధారాషికో

74. ఏ మొగల్ చక్రవర్తి పాలనను ఎలిజబెత్ యుగంతో పోలుస్తారు?

1) అక్బర్ 2) షాజహాన్ 3) ఔరంగజేబు 4) జహంగీర్

75.విజయనగర సామ్రాజ్యంలో వజ్రాలు, బంగారం, ముత్యాలను బజార్లలో రాశులుగా పోసి అమ్మేవారని తన రచనల్లో తెలిపినవాడు?

1) అబ్దుల్ రజాక్ 2) డొమింగో ఫెజ్ 3) నికోలో కాంటి 4) న్యూనీజ్

76. బ్రిటిష్ ఇండియాలో గవర్నర్ జనరల్‌గా పనిచేసిన కిందివారిని కాలాల వారీగా ఆరోహణ క్రమంలో తెలపండి?

1) వారన్ హేస్టింగ్స్- కారన్ వాలీస్- వెల్లస్లీ- విలియం బెంటిక్- డల్హౌసీ
2) కారన్ వాలీస్- వెల్లస్లీ- వారన్ హేస్టింగ్స్- డల్హౌసీ- విలియం బెంటిక్
3) వెల్లస్లీ- వారన్ హేస్టింగ్స్- విలియం బెంటిక్ - డల్హౌసీ-కారన్‌వాలీస్
4) సర్‌జాన్ షోర్- వెల్లస్లీ- కారన్ వాలీస్- విలియం బెంటిక్- వారన్ హేస్టింగ్స్

77. 1857 సిపాయిల తిరుగుబాటు విఫలం కావడానికి అత్యంత ముఖ్యకారణం?

1) తిరుగుబాటుదారుల్లో ఐక్యత, తగిన వ్యూహం లేకపోవడం
2) స్వదేశీ సంస్థానాధీశులు తిరుగుబాటు దారులకు వ్యతిరేకంగా బ్రిటిషర్లకు సహాయం చేయడం
3) సరైన నాయకత్వం లేకపోవడం
4) బ్రిటిషర్ల బలమైన సైనిక శక్తి

78. 1858 తర్వాత ఏర్పడిన కరువులను సమీక్షించిన ప్రభుత్వ క్షామ నివారణ సంఘం కరువుల నివారణకు సూచించిన సూచనల్లో లేనిది?

1) వృద్ధులు, అంగవైకల్యం ఉన్నవారికి ఉచిత భోజన సదుపాయం కల్పించాలి
2) క్షామ పీడిత ప్రాంతాల్లో భూమిశిస్తును తొలగించాలి
3) ఆంగ్లవిద్యను ప్రవేశపెట్టి యువరైతులకు కిందిస్థాయి ప్రభుత్వోద్యోగాలివ్వాలి
4) ఆహార పదార్థాలను దాచి, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులను కఠినంగా శిక్షించాలి.

79. స్వామి దయానంద సరస్వతి ముఖ్య సందేశం?

1) వేదాలకు తిరిగి వెళ్దాం
2) మానవసేవే మాధవ సేవ
3) భారతదేశం ఉత్తమమైన స్వర్గం
4) పైవన్నీ

80. లక్నో ఒడంబడిక జరిగిన సంవత్సరం?

1) 1913
2) 1916
3) 1918
4) 1919

81. ఏ ఉద్యమంలో భాగంగా బ్రిటిషర్లు ఇచ్చిన 'కైజర్-ఎ-హింద్' బిరుదును గాంధీ త్యజించారు?

1) వందేమాతర
2) శాసనోల్లంఘన
3) సహాయ నిరాకరణ
4) క్విట్ ఇండియా

82. గదర్ అంటే ?

1) విప్లవం
2) పోరాటం
3) ప్రాణాలర్పించడం
4) తిరుగుబాటు

83. నిర్మాణాల్లో కాంక్రీట్‌ను మొదట ఉపయోగించినవారు?

1) అరబ్బులు
2) చైనీయులు
3) రోమన్లు
4) గ్రీక్‌లు

84. లాటిన్ అమెరికా దేశాలను తొలిసారి కనిపెట్టినవారు?

1) కొలంబస్, స్టాన్లీ
2) పిజారో, కోర్టే
3) హెన్రీ, మ్యోడియాజ్
4) లివింగ్‌స్టన్, లియోపోల్డ్

85. బోస్టన్ తేనీటి విందు సంఘటనకు కారణం?

1) తేయాకుపై పన్ను
2) వలస కార్మికులపై అధిక నిర్బంధం
3) తేయాకు దిగుమతి నిషేధం
4) ఆంగ్లేయులు నౌకాశ్రయాన్ని మూసివేయడం

86. నెపోలియన్ భవితవ్యానికి శాశ్వతంగా తెరదించిన యుద్ధం?

1) లీప్‌జిగ్
2) బ్యాటిల్ ఆఫ్ నేషన్స్
3) మొదటి ప్రపంచ
4) వాటర్లూ

87. నానాజాతి సమితి ప్రధాన కౌన్సిల్‌లో సభ్యత్వం ఉన్న దేశం?

1) అమెరికా
2) జపాన్
3) రష్యా
4) చైనా

88. ఇల్ పాపోలో డి ఇటాలియాను ప్రారంభించినవారు?

1) ముస్సోలిని
2) హిట్లర్
3) జోసెఫ్ మజ్జిని
4) గారిబాల్డీ

89. వీటిలో సరైనవి?

i) ట్రూమన్ సిద్ధాంతానికి పొడిగింపే మాల్తోవ్ ప్రణాళిక

ii) మాల్తోవ్ ప్రణాళిక మార్షల్ ప్రణాళికకు ప్రతిచర్య

1) రెండూ సరైనవే
2) ఏవీ సరైనవి కావు
3) i మాత్రమే సరైంది
4) ii మాత్రమే సరైంది

90. ప్రపంచ చిత్రకళారంగంలో త్రిమూర్తులుగా పేరొందినవారు?

1) లియోనార్డో డావిన్సీ, మైఖేలాంజిలో, పెట్రార్క్
2) మైఖేలాంజిలో, పెట్రార్క్, డాంటే
3) లియోనార్డో డావిన్సీ, మైఖేలాంజిలో, రాఫెల్
4) లియోనార్డో డావిన్సీ, రాఫెల్, డాంటే

91. గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక ఏర్పాట్లు చేసే అధికారం ఉన్నవారు?

1) గ్రామ ఎగ్జిక్యూటివ్ అధికారి
2) మండలాభివృద్ధి అధికారి
3) గ్రామ సర్పంచ్
4) జిల్లా పంచాయతీ అధికారి

92. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ.) 30 రోజుల్లోగా కోరిన సమాచారం దరఖాస్తు దారుకు ఇవ్వకపోతే ఎవరికి అప్పీలు చేసుకోవాలి?

1) సంబంధిత ప్రభుత్వ విభాగ ప్రధానాధికారి
2) జిల్లా కలెక్టరుకు
3) జిల్లా న్యాయాధికారికి
4) రాష్ట్ర ప్రధాన ప్రజా సమాచార కమిషనర్‌కు

93. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ ను ఏ సంవత్సరంలో స్థాపించింది?

1) 1945
2) 1946
3) 1947
4) 1948

94. మనరాజ్యాంగ నిర్మాతల ద్రుఢ సంకల్పాన్ని ప్రతిబింబించే అంశం?

1) రాజ్యాంగ ప్రవేశిక
2) ప్రాథమిక హక్కులు
3) అత్యవసర అధికారాలు
4) కేంద్ర- రాష్ట్ర సంబందాలు

95. భారత రాజ్యాంగం మనదేశాన్ని ఎలా ప్రస్తావిస్తూ ప్రకటించింది?

1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ ఫెడరేషన్
3) యూనియన్ ఆఫ్ ఇండియా
4) యూనియన్ ఆఫ్ స్టేట్స్

96. గ్రీక్ భాషలోని డెమోస్ అంటే ప్రజలు క్రోషియా అంటే?

1) ప్రభుత్వం
2) సమానత్వం
3) పరిపాలన
4) ప్రజాస్వామ్యం

97. సామ్యవాదం పట్ల భారతీయుల ప్రగాఢ విశ్వాసాన్ని తెలపడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ?

1) 44వ
2) 42వ
3)73,74వ
4)పైవన్నీ

98. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించిన అలీన దేశాల శిఖరాగ్ర సమావేశం (1976) ఎక్కడ జరిగింది?

1) న్యూఢిల్లీ
2) బెల్‌గ్రేడ్
3) కొలంబో
4) అల్జీర్స్

99. అవశిష్టాంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ శాసనాలు చేస్తే ఆధిక్యత ఎవరిది?

1) కేంద్ర ప్రభుత్వం
2) ఏ శాసనం వల్ల ప్రజలకు ఎక్కువ ఉపయోగముందో దాన్ని అమలు చేస్తూ రాష్ట్రపతి నిర్ణయిస్తారు
3) పార్లమెంట్ చర్చించి నిర్ణయిస్తుంది
4) ఆ పరిస్థితి రాదు

100. వార్షిక ఆర్థిక నివేదికను సిద్ధం చేయించి పార్లమెంటుకు సమర్పించే అధికారం ఉన్నవారు?

1) రాష్ట్రపతి
2) ప్రధానమంత్రి
3) కేంద్ర ప్రణాళిక సంఘం
4) కేంద్ర ఆర్థిక మంత్రి

101. లోక్‌సభ స్థానాల సంఖ్యను ఆధారం చేసుకొని రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చితే?

1) ఆంధ్రప్రదేశ్, బీహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్
2) ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, కర్నాటక
3) రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్
4) సిక్కిం, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్

102. రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన వివాదాలు తన ముందుకు వచ్చినప్పుడు సుప్రీంకోర్టు ఏ అధికారంతో జోక్యం చేసుకుంటుంది?

1) సలహా
2) న్యాయ సమీక్ష
3) ప్రాథమిక విచారణ
4) పునర్విచారణ

103. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించిన మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ లో అధికారాల రీత్యా శక్తివంతమైంది?

1) గ్రామపంచాయతీ 2) పంచాయతీ సమితి 3) మండల పరిషత్ 4) జిల్లా పరిషత్

104. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎలా ఎన్నికవుతారు?

1) జిల్లా పరిషత్ సభ్యుల రహస్య ఓటింగ్ పద్ధతిద్వారా
2) జిల్లా పరిషత్ సభ్యులు తమలో కొందరిని రాజకీయ పక్షాల వారీగా ఎన్నుకుంటారు
3) జిల్లా సమీక్షా సలహా మండలి సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్‌లతో చర్చించి, జిల్లా ఇన్‌చార్జిమంత్రి సభ్య లను ప్రకటిస్తారు
4) జిల్లా పరిషత్ చైర్మన్ నామినేట్ చేస్తారు

105. వయోజన ఓటింగ్ హక్కు ప్రాతిపదికపై ఎన్నికలు జరగాలని చెప్పే రాజ్యాంగ అధికరణ?

1) 324 2) 323 3) 326 4) 328

106. ఎస్సీ, ఎస్టీలపై అకృత్యాల నిషేధ చట్టం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?

1) 1988 2) 1990 3) 1989 4) 1986

107. ఎక్కడ నిర్వహించిన శిఖరాగ్ర సమా వేశంలో దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలి (సార్క్)ని స్థాపించారు?

1) న్యూఢిల్లీ 2) కరాచీ 3) ఖాట్మండు 4) ఢాకా

108. 'ది ప్రిన్స్' గ్రంథ రచయిత?

1) ప్లేటో 2) అరిస్టాటిల్ 3) మాకియవెల్లి 4) మాంటెస్క్యూ

109. ప్రజల పరస్పర అవసరాలను తీర్చే వ్యవస్థ

1) సమాజం 2) ప్రభుత్వం 3) కుటుంబం 4) రాజ్యాంగం

110. కాలినడకన వెళ్లేవారు రోడ్డు దాటడానికి క్షేమకరమైన ప్రదేశం?

1) ఫుట్‌పాత్ 2) ట్రాఫిక్ ఐల్యాండ్ 3) డివైడర్ 4) జీబ్రా క్రాసింగ్

111. వీటిలో సరైనవి?

i) 14 వ ప్రకరణ : జీవించే హక్కు ii) 17వ ప్రకరణ : చట్టంముందు అందరూ సమానులే
iii) 39వ ప్రకరణ: స్త్రీ,పురుషులకు సమాన వేతనం
iv) 48వ ప్రకరణ: పర్యావరణాన్ని రక్షించాలి
v) 16వ ప్రకరణ: ఎస్.సి. ఎస్.టి. ప్రభుత్వోద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

1) i,iii,iv 2) iii,iv,v 3) i,ii,v 4) పైవన్నీ

112. అవ్యవస్థీకృత రంగంలోని పరిశ్రమలు?

1) రసాయన 2) సైకిల్ తయారీ 3) హ్యాండ్‌పేపర్ తయారీ 4) ట్యూబ్‌లైట్ తయారీ

113. సంపూర్ణ ఉద్యోగిత ద్వారానే ఆర్థిక స్థిరత్వం సాధ్యమని సూత్రీకరించిన ఆర్థికవేత్త?

1) మేనార్డ్ కీన్స్ 2) అమర్త్యసేన్ 3) ఆడంస్మిత్ 4) మార్షల్

114. హరిత విప్లవంలో భాగం కాని అంశం?

1) బిందు, తుంపర సేద్యం ద్వారా నీటి వనరుల రక్షణ

2) మెరుగైన జలవనరుల నిర్వహణ ద్వారా పూర్తిస్థాయి వినియోగం

3) సస్యరక్షణలో ఎరువులు, పురుగు మందుల ఉపయోగం

4) అధిక దిగుబడి రకాల విత్తనాల ఉత్పత్తి

115. న్యాయ సమ్మతమైన ఆర్థికాభివృద్ధి లక్ష్యం గా అమలుచేసిన పంచవర్ష ప్రణాళిక?

1) 8 2) 6 3) 4 4) 5

116. జాతీయ ఆదాయం అంటే?

1) మార్కెట్ ధరల్లో స్థూల జాతీయో త్పత్తి నుంచి సబ్సిడీలను తీసివే యగా వచ్చేది

2) ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీ యోత్పత్తి నుంచి తరుగుదలను తీసివేయగా వచ్చేది

3) మార్కెట్ ధరల్లో నికర జాతీయో త్పత్తి నుంచి సబ్సిడీలను తీసి వేయగా వచ్చేది

4) ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయోత్పత్తి నుంచి తరుగుదలను తీసివేయగా వచ్చేది

117. ఆర్థికాభివృద్ధికి సాంఘిక సూచిక కానిది?

1) నగరీకరణ 2) ఆయుఃప్రమాణం 3) శిశు మరణాలు 4) పేదరికం

118. ఒక ప్రభుత్వోద్యోగి వార్షిక ఆదాయం ₹ 2లక్షలు. ₹1 లక్ష 60 వేల ఆదాయ పరిమితి కంటే ఎక్కువ సంపాదించేవారు ఆదాయ పన్ను పరిధిలోకి వస్తారనుకుంటే ఆయన అనుపాత పన్ను విధానం ప్రకారం పన్నుగా ఎంత చెల్లించాలి?, పురోగామి పన్ను విధానం ప్రకారం ఎంత చెల్లించాలి?

(స్లాబ్ రేట్లు: అనుపాత పన్ను విధానం ప్రకారం 1,60,000 పైన ఆదాయానికి 20 శాతం; పురోగమి పన్ను విధానం ప్రకారం 1,60,000– 1,80,000 వరకు 20 శాతం, 1,80,000 – 2 లక్షల వరకు 30 శాతం)

1) ₹ 6000, 5000 2) ₹ 8000, 10000 3) ₹6000, 4000 4) ₹ 8000,4000

119. బడ్జెట్ లోటుకు రుణాలు, ఇతర అప్పులను కలిపితే వచ్చేది?

1) కోశ లోటు 2) ప్రాథమిక లోటు 3) రెవెన్యూ లోటు 4) మూలధన లోటు

https://recruitmentindia.in/previous-papers/

120. నమ్మకం, విశ్వాసానికి ప్రాముఖ్యమిచ్చేవి

1) బిల్స్ ఆఫ్ ఎక్స్ఛేంజ్ 2) డ్రాఫ్ట్స్ 3) బాండ్స్ 4) డిబెంచర్స్

121. ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌ల ఏర్పాటు ఆవశ్యకతను సూచించిన కమిటీ?

1) సింఘ్వీ 2) రంగరాజన్ 3) చక్రవర్తి 4) నరసింహన్

122. ఆర్థిక వస్తువులు అంటే?

1) నిత్యావసర వస్తువుల తయారీకి ఉపయోగించే ముడిసరుకులు
2) మానవులు విలాసాలకు ఉపయోగించే వస్తువులు
3) మానవ కోరికలను తీర్చగలిగిన కొరత స్వభావం ఉన్న వస్తువులు
4) అధిక ధరలతో కూడి సరఫరా తక్కువగా ఉన్న వస్తువులు

123. వీటిలో ఉత్పత్తి కారకాలు?

1) మూలధనం –శ్రమ– భూమి 2) భూమి–వ్యవస్థాపనం–సాంకేతిక పరిజ్ఞానం
3) శ్రమ–సాంకేతిక పరిజ్ఞానం– మూలధనం 4) పైవన్నీ

124. మన ఆర్థిక వ్యవస్థలో విద్యుత్ సరఫరా, గ్యాస్ సప్లై ఏ రంగంలోకి వస్తాయి?

1) ప్రాథమిక 2) ద్వితీయ 3) తృతీయ 4) సేవా

125. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఆధారపడదగిన నీటివనరుల్లో ఎంతశాతం వినియోగం అవుతున్నాయి?

1) 42 2) 58 3) 62 4) 70

126. జీవన ప్రమాణం నిర్ణయించే అంశాల్లో లేనిది?

1) పర్యావరణం 2) విద్య 3) నిరుద్యోగం 4) గృహవసతి

127. ఉపాంత ప్రయోజనం అంటే?

1) ఉత్పత్తిదారుడు డిమాండ్ కనుగుణంగా సరఫరా పెంచినప్పుడు అదనంగా వచ్చే రాబడి
2) వినియోగదారుడు వస్తువులను అదనంగా ఉపయోగించడం వల్ల మొత్తం ప్రయోజనంలో వచ్చే మార్పు
3) వ్యవస్థాపకులు ఉత్పత్తి వ్యయానికి అనుగుణంగా మూలధనం పెట్టినప్పుడు వచ్చే ప్రయోజనంలో ఎలాంటి మార్పు ఉండకపోవడం
4) అమ్మకందారులు సరఫరా డిమాండ్ వ్యాకోచత్వంలో ధరలు పెరిగినప్పుడు వారు పొందే లాభంలో మార్పు

128. ద్రవ్యోల్బణం నివారించడానికి ఇలా చేయకూడదు?

1) ధరలను నియంత్రించాలి 2) బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలి
3) ఉత్పత్తులను పెంచాలి 4) ద్రవ్యసప్లయ్ పెంచాలి

https://recruitmentindia.in/previous-papers/

129. 1952 తర్వాత భారతదేశంలోని పాఠశాలల్లో సాంఘిక అధ్యయనం ఏ విధంగా ఉంది?

1) ఐచ్ఛిక విషయం
2) నిర్బంధ పాఠ్య విషయం
3) చరిత్ర, భూగోళ శాస్త్రాలకే పరిమితం
4) ఆర్థిక, పౌరశాస్త్రాలకే పరిమితం

130. ఉపాధ్యాయుడు తరగతి బోధనలో దృష్టిలో ఉంచుకున్న అంతిమ గమ్యం?

1) లక్ష్యం
2) ఉద్దేశాలు
3) ఆశయాలు
4) స్పష్టీకరణలు

131. వర్తమాన వ్యవహారాలు ప్రదర్శించడానికి అనువైన బోర్డు?

1) ఫ్లానెల్
2) బులెటిన్
3) మాగ్నెటిక్
4) బ్లాక్

132. బ్లూ ప్రింట్‌లో లేని పట్టిక?

1) విషయ భారత్వ
2) ఆశయ భారత్వ
3) ప్రశ్నరూప భారత్వ
4) ఏదీకాదు

133. వ్యవహారిక సత్తావాద సాంఘికశాస్త్ర ప్రణాళిక ఎలా ఉంటుంది?

1) సహసంబంధ ఉపగమం
2) సమైక్య ఉపగమం
3) శీర్షికా ఉపగమం
4) వర్తులాకార ఉపగమం

134. మొదలియార్ కమిషన్ విషయ తంత్ర పరీక్షలను ఎంత శాతం పెట్టొచ్చని పేర్కొంది?

1) 15 నుంచి 30
2) 5 నుంచి 50
3) 15 నుంచి 40
4) 25 నుంచి 50

135. పాఠశాల విద్యార్థులు గ్రామస్థుల సహకారంతో రోడ్డును నిర్మించారు. విద్యార్థుల ఈ చర్య దేన్ని సూచిస్తుంది?

1) పాఠశాల- ప్రభుత్వ భాగస్వామ్యం
2) పాఠశాల- సమాజ భాగస్వామ్యం
3) సమాజం- ప్రభుత్వ భాగస్వామ్యం
4) విద్యార్థులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యం

136. విద్యార్థుల స్వీయాభిప్రాయాల వ్యక్తీ కరణకు ఎక్కువగా అవకాశం కల్పించని పద్ధతి?

1) సామాజికీకృత
2) సమస్యా పరిష్కార
3) ఉపన్యాస
4) పర్యవేక్షితాధ్యాయనం

137. అమెరికా ఖండాన్ని--- కనుగొన్నాడు అనే ప్రశ్నద్వారా మాపనం చేయదలచుకున్న లక్ష్యం?

1) జ్ఞానం
2) అవగాహన
3) వినియోగం
4) నైపుణ్యం

138. వీటిలో నిజమైన వస్తువు?

1) డయాగ్రమ్
2) డయోరమా
3) స్పెసిమన్
4) నమూనా

139. ఆత్మాశ్రయత ఎక్కువగా ఉండే ప్రశ్న?

1) ప్రణాళికా సంఘం అధ్యక్షుడెవరు?
2)అలీన రాజ్యాల మొదటి సమావేశం జరిగిన పట్టణం?
3) క్రూసేడులు అంటే ఏమిటి?
4) జాతీయ సమైక్యతకు అవరోధాలేవి?

https://recruitmentindia.in/previous-papers/

140. శామ్యూల్ జాన్సన్ ప్రకారం సాంఘిక అధ్యయనాల ఉపాధ్యాయుడు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ప్రత్యేక లక్షణం?

1) అధ్యయనం 2) పరిశీలన 3) ప్రయాణం 4) పైవన్నీ

141. విద్యార్థులు ఏ లక్ష్యాలు సాధించారో తెలుసుకోవాలనుకుని హైస్కూల్ ఉపా ధ్యాయుడు యూనిట్ నికష తయారు చేశాడు. ఆ నికష విద్యార్థుల లక్ష్యసాధనను మాపనం చేసింది. అనికషకున్న గుణం?

1) విశ్వసనీయత 2) వస్త్వాశ్రయత 3) సప్రమాణత 4) అత్మాశ్రయత

142. లోపనిర్ధారణ నికషకు సంబంధించి సరైన ప్రవచనం కానిది?

1) ఎప్పుడు అవసరం అనుకుంటే అప్పుడు నిర్వహించొచ్చు
2) నిర్ణీత సమయాల్లోనే నిర్వహించాలి
3) జవాబులు రాయడంలో కాల పరిధి లెక్కలోకి తీసుకోవడం
4) విద్యార్థి లోపాలు, బలహీనతలను ఉపాధ్యాయుడు కనుక్కోవచ్చు

143. విద్యార్థులు పటాలు అధ్యయనం చేయడం, గీయడానికి అనువైన దీపిక?

1) ఉపాధ్యాయుల కర 2) విద్యార్థుల కర 3) విద్యార్థుల క్రియా 4) ఉపాధ్యాయుల క్రియా

144. తరగతి గదిలో చేపట్టిన పని విభాగం అభివృద్ధిని తెలిపే యూనిట్?

1) విషయజ్ఞాన 2) బోధన 3) వనరుల 4) నిర్మాణాత్మక

145. 'సూర్య కుటుంబం– భూమి' అనే పాఠ్యం 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు క్రమానుగతంగా సంగ్రహ చిత్రంగా ఉండి వివరణాత్మకంగా రాయడం ఏ ఉపగమం?

1) వర్తులాకార 2) ఏకకేంద్ర 3) కాలక్రమ 4) సమిశ్రణ

146. సెకండరీ విద్యా కమిషన్ సూచించిన అనుభవ సాఫల్య పాఠ్యప్రణాళికా సూత్రా న్ని అనుసరించే పద్ధతి?

1) సమస్యాపరిష్కార 2) ప్రకల్పన 3) ఉపన్యాస ప్రదర్శన 4) సామాజీకీకృత ఉద్గార

147. తరగతి గదిని సమాజంలోకి తీసుకొని పోవడం ఏ పద్ధతి ద్వారా అనుసరించొచ్చు

1) సమస్యాపరిష్కార 2) ప్రకల్పన 3) ఉపన్యాస ప్రదర్శన 4) సామాజీకీకృత ఉద్గార

148. 8వ తరగతిలోని 'సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం' అనే పాఠ్యాంశం ద్వారా సాధించే 1986 జాతీయ విద్యా విధానం లోని మౌలికాంశం?

1)పరిసరాల సంరక్షణ 2)శాస్త్రీయ ధోరణి
3) చిన్న కుటుంబ భావన 4) సామాజిక అవరోధాల తొలగింపు

149.21వ శతాబ్దంలో రాబోయే సాంకేతిక పరిజ్ఞాన సంబంధ సవాళ్లకు ధీటుగా విద్యాప్రణాళిక ఉండాలంటే?

1) 15 ఏళ్లకొకసారి విద్యాప్రణాళిక మార్చాలి 2) ప్రస్తుత పద్ధతి కొనసాగించాలి
3) సరళత సూత్రాన్ని కొనసాగించాలి 4) దృఢంగా, నిశ్చలంగా విద్యాప్రణాళిక ఉండాలి

150.NCERT రూపొందించిన చారిత్రక విషయాలు వివాదాస్పదంగా ఉన్నాయి. వాటిని ఉపాధ్యాయుడు?

1) వాగ్వాదం కింద బోధించాలి 2) వివాదాస్పద అంశాలు బోధించరాదు
3) శాంతియుత వాతావరణంలో చర్చలు జరపాలి 4)అలాంటి అంశాన్ని సున్నితంగా దాటవేయాలి

151. బోధనా సామగ్రి వినియోగం, మానవ వనరులు సమర్థంగా ఉపయోగించుకోవడానికి అనువైన పద్ధతి?

1) జట్టు బోధన 2) సూక్ష్మబోధన 3)స్థూల బోధన 4)కార్యక్రమయుత బోధన

152. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఏ పద్ధతి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు?

1) మూలాధార 2) పర్యవేక్షితాధ్యయనం 3) సామాజీకృత కథనం 4) ప్రకల్పన

153. వీటిలో దృశ్యశ్రవణ పరికరం?

1) స్లైడ్ 2) టెలివిజన్ 3) ఎపిడియోస్కోప్ 4) ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్

154. అభిరుచి అనే లక్ష్యం ఏ రంగానికి సంబంధించింది?

1) జ్ఞానాత్మక 2) భావావేశ
3) మానసిక చలనాత్మక 4) జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక

155. కోబన్ ప్రకారం వినడం ద్వారా అభ్యసనం ఎంత శాతం జరుగుతుంది?

1) 15 2) 3.5 3) 11 4) 23

156. ఉపాధ్యాయుడు పాఠాన్ని బోధించేట ప్పుడు గైహికం ముందు ఏ సోపానం అనుసరించాలి?

1) సాధారణీకరణం 2) పునర్విమర్శ 3) ఇంటిపని 4) నియోజనం

157. విద్యార్థులు సూర్యకుటుంబం నమూనాను తయారుచేయడం కిల్‌ప్యాట్రిక్ ప్రకారం ప్రాజెక్టు రకాల్లో దేనికి సంబంధించింది?

1) ఉత్పత్తిదారుని రకం 2) వినియోగదారుని రకం
3) సమస్యారకం 4) తర్ఫీదు రకం

158. నిగమన, ఆగమన ప్రక్రియల ద్వారా బోధించే పద్ధతి?

1) ప్రకల్పన 2) సమస్య 3) మూలాధార 4) సామాజీకృత కథన

https://recruitmentindia.in/previous-papers/

159. మహాత్మాగాంధీ పాఠ్యాంశం విన్న విద్యార్థి నిజాయితీ పెంపొందించుకున్నాడు. ఆ విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?

1) అభిరుచి 2) వైఖరులు 3) ప్రశంస 4) వినియోగం

160. సమస్యా పరిష్కార పద్ధతిలో ఎక్కువగా సాధించగల లక్ష్యం?

1) అభిరుచి 2) జ్ఞానం 3) వినియోగం 4) నైపుణ్యం

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 41) 2 | 42) 1 | 43) 4 | 44) 1 | 45) 1 | 46) 3 | 47) 2 | 48) 4 |
| 49) 2 | 50) 3 | 51) 1 | 52) 4 | 53) 2 | 54) 4 | 55) 3 | 56) 1 |
| 57) 4 | 58) 3 | 59) 3 | 60) 2 | 61) 1 | 62) 2 | 63) 4 | 64) 3 |
| 65) 2 | 66) 1 | 67) 4 | 68) 4 | 69) 3 | 70) 1 | 71) 2 | 72) 3 |
| 73) 4 | 74) 2 | 75) 3 | 76) 1 | 77) 4 | 78) 3 | 79) 1 | 80) 2 |
| 81) 3 | 82) 4 | 83) 3 | 84) 2 | 85) 1 | 86) 4 | 87) 2 | 88) 1 |
| 89) 4 | 90) 3 | 91) 3 | 92) 1 | 93) 2 | 94) 1 | 95) 4 | 96) 3 |
| 97) 2 | 98) 3 | 99) 4 | 100) 1 | 101) 1 | 102) 3 | 103) 2 | 104) 4 |
| 105) 3 | 106) 2 | 107) 4 | 108) 3 | 109) 1 | 110) 4 | 111) 2 | 112) 3 |
| 113) 1 | 114) 1 | 115) 3 | 116) 2 | 117) 4 | 118) 2 | 119) 1 | 120) 1 |
| 121) 4 | 122) 3 | 123) 4 | 124) 2 | 125) 1 | 126) 3 | 127) 2 | 128) 4 |
| 129) 2 | 130) 3 | 131) 2 | 132) 2 | 133) 2 | 134) 3 | 135) 2 | 136) 3 |
| 137) 1 | 138) 3 | 139) 4 | 140) 4 | 141) 3 | 142) 4 | 143) 3 | 144) 2 |
| 145) 2 | 146) 2 | 147) 2 | 148) 2 | 149) 3 | 150) 3 | 151) 1 | 152) 2 |
| 153) 2 | 154) 2 | 155) 3 | 156) 2 | 157) 1 | 158) 2 | 159) 2 | 160) 3 |